# భాగం 1:

# దేవుని అపరిమితత్వం

మనం ఆలోచన చేసేటప్పుడు, చిత్రాల్లోనో లేక మాటల్లోనో ఆలోచిస్తాం. మనస్సుకు ఏది తట్టుతుంది అనేది నిజంగా ప్రాముఖ్యమయ్యింది కాదు, ఎందుకంటే మాటలు, చిత్రాలు కేవలం సందేశాన్ని అందించడానికిగాని, గ్రహించడానికిగాని, గురుతులై యుంటాయి. అనుదిన జీవితంలో యివి బాగా పని చేస్తాయి. ఏదియేలాగున్నా, సర్వ సాధారణమైన వాటిని వివరించడానికి తరచుగా మనం కష్టపడతాం. "అది నాకు తెలుసు, కాని నేను దాన్ని చెప్పలేకపోతున్నాను" అని ఎంత తరచుగా మనం చెప్పియుంటాం? సాధారణం కాని వాటిని, ఎంతో విశాలమైన వాటిని వివరించవలసిన అవసరం వచ్చినప్పుడు పూర్తిగా మనలను తప్పించుకొని పోతున్నట్టు భయపెట్టడంవలన పరిస్థితి మరి కఠినంగా మారిపోతుంది.

ఇందువలననే దేవుని గూర్చి మాట్లాడడం కష్టమౌతుంది. మన మామూలు సంభాషణ – అనుదిన అనుభవం, ఎరిగిన మాటలు ఎక్కువ దూరం వెళ్లకముందే అయిపోతాయి. మన ఆలోచనలు విశాలపరచబడుతూ ఉండగా, పెద్దదైన, ఎక్కువ భావాన్ని వ్యక్తపరచే పదాలను ఉపయోగింపవలసివస్తుంది. దేవుని గూర్చి ఈలాటి చర్చ ఎక్కువ ఉన్నత మౌతుంది మరియు "దైవ శాస్త్ర"మౌతుంది. వింతైన పర్వత శ్రేణిలో మనం ఉన్నట్టు కనుగొంటాం. ఇది అతి చేదైన సందిగ్ధాన్ని జనింప చేయవచ్చు: అధిక మధికంగా మాట్లాడడం బహు తక్కువ తక్కువగా గ్రహించడం కావచ్చు.

తన ప్రసన్నత, తెలివి, శక్తి అనేవాటి విషయంలో దేవుడు అపరిమితుడై యున్నాడన్న బైబిలు దృఢ విశ్వాసం విషయమై ఇప్పుడు మనం అక్కర కలిగియున్నాం. ఇది దేవుని యొక్క ఉనికిని ఊహించుతుందనుకో. దేవుని ఉనికిని గూర్చి లేక ఆయన వాస్తవాన్ని గూర్చి వాదించడంలో సృష్టిని గూర్చిన ఆదికాండపు వర్ణన ఏ సమయాన్నీ గడపలేదు: "ఆదియందు దేవుడు ..." (ఆది. 1:1). ఇలా నిలవడం అంటే, బైబిలు ప్రాథమికంగా దేవుని రూఢిపరచుతుంది, ఆయన కొరకు విన్నవించడమో లేక ఆయన పక్షంగా వాదించడమో కాదు. దేవుని ఉనికియే ఆరంభపు బిందువైన వాస్తవంతో, ఆయన స్వభావాన్ని చర్చించడంలో బైబిలు లేఖకులు స్వతంత్రించారు.

ఆయన స్వభావానికి మూలాధారమైనది ఆయన ఉనికియే. మండుతున్న పొద దగ్గర దేవుడు మోషేకు ఆజ్ఞాపించినప్పుడు, "ఉన్నవాడను" పంపానని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పమన్నాడు (నిర్గమ. 3:14బి). ఇలాటి వ్యక్తిగతమైన గుర్తింపు యింతక మునుపు తెలియబడలేదు (నిర్గమ. 6:2, 3). నిరంతరం స్వయం ఉనికిలోని దేవుడు బైబిలు

లేఖకులకు ఆయన ప్రసన్నతలోను, తెలివిలోను, శక్తిలోని అపరిమితుడని బయలు పరచుకొన్నాడు (కీర్తన. 139:1-12; యిర్మీయా 32:17; మార్కు 10:27). అందువలన, మనము యిప్పుడు ఈ మూడు సహజ గుణములను ఆలోచింపబోతున్నాము.